ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 337 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 15 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## రాష్ట్రవ్యాప్తంగా
# బీఆర్ఎస్ నిరసనల జోరు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా



**హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం):** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుగారు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో "దిష్టిబొమ్మ దగ్ధం" కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుంది. ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్ధాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. అనంతరం ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరి గుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, డాక్టర్ హుస్సేన్, కమలాకర్ ..మిగతా 2లో



## కొలిక్కిరాని తెలంగాణ బిజెపి
# అధ్యక్ష పదవి

### బిసి నేతలల్లో ఒకరిని ఎంపిక చేసేందుకు కసరత్తు
### జాబితాలో ముందుకు చేరిన ధర్మపురి అర్వింద్ పేరు ?

**న్యూఢిల్లీ, మార్చి 14 (ప్రభాత ఉదయం):** తెలంగాణలో కమల దళపతి ఎంపిక మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర పగ్గాలు ఎవరికి అప్పగించాలనే అంశంపై జాతీయ నాయకత్వం తర్జనభర్జన పడుతోంది. తెలంగాణలో బీసీ వాదం బలంగా వినిపిస్తోన్న నేపథ్యంలో అధ్యక్షుడి ఎంపిక సవాల్‌గా మారింది. అయితే బిసినే చేస్తారన్న వాదనా ఉంది. లేకుంటే ఎస్సీని కుర్చీలో కూర్చోబెడతారన్న వాదనా ఉంది. ఈ క్రమంలో ధర్మపురి అర్వింద్ పేరు తాజాగా చర్చల్లో ముందుకు వచ్చినట్లు సమాచారం. ఆయన అయితే బండి సంజయ్ లాగా దూకుడుగా వ్యవహరిస్తారని అంటున్నారు. ఏప్రిల్‌లో జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. అప్పటిలోగా దేశంలోని సగానికిపైగా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ అధ్యక్షుడి ఎన్నిక మార్చి నెలాఖరులోపు ఉంటుందని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి కేంద్రంలో కీలకమైన బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో పార్టీ రాష్ట్ర నాయకత్వ ..మిగతా 2లో



## ఐక్యతా స్ఫూర్తి కొనసాగించాలి

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఐక్యతా స్ఫూర్తితో వర్ధిల్లాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. శుక్రవారం హైదరాబాద్ రాజ్ భవన్ లో నిర్వహించిన హెూలీ వేడుకలో గవర్నర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజ్ భవన్ సిబ్బంది, సిబ్బంది పిల్లలు, అధికారులతో కలిసి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హెూలీ ఆడారు. చిన్నారులకు రంగులను పూశారు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో హెూలీ జరుపుకోవాలని కోరారు. సహజసిద్ధమైన రంగులతోనే హెూలీ నిర్వహించుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధులను
# అవమానిస్తున్న టిటిడి



### సిఫారసు లేఖలను అంగీకరించకపోవడం దుర్మార్గం
### టిటిడితో ఇక తాడోపేడో తేల్చుకుంటాం
### బిజెపి ఎంపి రఘునందన్ రావు హెచ్చరిక

**తిరుమల, మార్చి 14 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనుమతించకపోతే, రాష్ట్రంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కలిసి తిరుమలలో టీటీడీ అధికారులతో తేల్చుకుంటామని మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు హెచ్చరించారు. ఇది తెలంగాణ ప్రాజప్రతినిధులను అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల ద్వారా భక్తులకు దర్శన అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు, వేసవి సెలవుల్లో అధిక సంఖ్యలో భక్తులు తిరుమలకు వచ్చేందున, తమ సిఫార్సు లేఖల ద్వారా వీరికి దర్శన అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. టీటీడీ బోర్డు ఇప్పటికే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను ఆమోదిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అంతేకాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 294 మంది ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అంగీకరించిన టీటీడీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎమ్మెల్యేలకే ..మిగతా 2లో



## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా
# రూపాయి తేలేదు

### రేవంత్ ఢిల్లీ పర్యటనలపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేసినా రాష్ట్రానికి ఎటువంటి నిధులు తీసుకురాలేకపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి రేవంత్ రెడ్డి మొత్తం 39 సార్లు ఢిల్లీకి వెళ్లినప్పటికీ, రాష్ట్రాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ తీరు 'గల్లీలో హెూదా మరిచి తిట్లు, ఢిల్లీలో చిట్‌చాట్లు' అన్నట్లు ఉందని, తన కార్యాలయం దాటి బయటకి రావడానికైనా తడబడే రేవంత్ ఢిల్లీలో మాత్రం మాటలతో కోటలు కట్టే ప్రయత్నం చేస్తున్నారని సెటైర్ వేశారు. ఈ మేరకు ఇవాళ కేటీఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పలు ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో సాగునీటి సమస్య తారాస్థాయికి చేరుకున్నా, పంటలు ఎండిపోతున్నా, రైతులు బిక్కుబిక్కుమంటూ విలవిలలాడుతున్నా సీఎం కనీసం సమీక్ష సమావేశం కూడా నిర్వహించకుండా ఢిల్లీకి వరుసగా పర్యటనలు ..మిగతా 2లో

# మా బంగారం తుప్పు పడుతోంది



### మాది మాకిచ్చేయండని గాలి పిటిషన్ తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం):** ఓఎంసీ కేసులో భాగంగా తమ ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్న 53 కిలోల బంగారు నగలు తుప్పు పట్టిపోతాయంటూ గనుల వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఆ నగలతో పాటు తమ వద్ద సీజ్ చేసిన నగదు, రూ.5 కోట్ల విలువైన బాండ్లను విడుదల చేయాలంటూ గాలి జనార్దన్‌రెడ్డి, ఆయన కుమార్తె జి.బ్రాహ్మణి, కుమారుడు జి.కిరీటిరెడ్డి పిటిషన్లు దాఖలు చేయగా, తెలంగాణ హైకోర్టు వాటిని కొట్టేసింది. బంగారు నగలు తుప్పుపట్టిపోతాయని, విలువ తగ్గుతుందన్న గాలి అభ్యర్థనను తిరస్కరించింది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే వాటిపై హక్కులు తేల్చుకోవాలని స్పష్టం చేసింది. అక్రమ మైనింగ్ ద్వారా రూ.884.13 కోట్ల ప్రజాధనం కొల్లగొట్టారని సీబీఐ కేసు నమోదుచేసి, నేరపూరిత సొమ్ముతో కొన్న నగలపై ఈడీ కూడా హక్కులు కోరుతోందని, అందువల్ల ఈ దశలో సీజ్ చేసిన వాటిని అప్పగించాలని ఉత్తర్వులు ఇవ్వలేమంది. ఓఎంసీ కేసు విచారణ పూర్తయ్యాకే నగలను, సొమ్మును తీసుకోవడానికి దరఖాస్తు చేసుకోవచ్చంది.

## గ్రూపు-3
# ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం):** తెలంగాణ గ్రూప్3 సర్వీసు పోస్టుల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్ర వెంకటేశం ఈ రోజు ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ వివరాలు నమోదుచేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. మొత్తం 1365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి రాష్ట్రవ్యాప్తంగా 1401 పరీక్ష కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో రాత పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 5,36,400 ..మిగతా 2లో





# చట్టసభలంటే విలువ లేని బిఆర్ఎస్

## స్పీకర్‌నే నిందించి... నిరసనలు చేయడమా

## బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం

హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం): చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభ మొత్తానికి అధిపతి స్పీకర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమే గాకుండా మొత్తం సభనే అవమానించడం అని మంత్రి అన్నారు. స్పీకర్ మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే కూడా సరిదిద్దుకోకుండా ..సభ మీది కాదు అని మాట్లాడిన జగదీశ్ రెడ్డి ముమ్మాటికి శిక్షార్హుడని అన్నారు. ఇంతచేసి తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు అని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ గమనిస్తున్న బీఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీశ్వర్ రెడ్డి చేసింది తప్పు.. స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదంటే వారికి సభ పట్ల ఎంత గౌరవం ఉందో తెలుస్తుందని అన్నారు. అడ్డంగా సభావేదికగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే ఈరోజు నిరసనలు తెలుపుతున్నారు అంటూ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునివ్వం హాస్యాస్పదం అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం అయినా బీఆర్ఎస్ పార్టీకి రావాలి అని పేర్కొన్నారు. సభలో ఏ విధంగా ఉండాలి సభ వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారని అనేది అర్థం అవుతుందన్నారు. ఇది ప్రజలు గమనించాలి.. సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయన్నారు. దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు.. ఇదే బీఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించి బర్తరఫ్ చేశారు.. ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా?.. ఇటువంటి మాటలు, నిరసనలు వద్దు ఎందుకంటే ఇది బీఆర్ఎస్ కి మంచిది కాదని పొన్నం సూచించారు.

## కొలిక్కిరాని తెలంగాణ బిజెపి అధ్యక్ష పదవి

మొదటి పేజీ తరువాయి...

బాధ్యతలను మరొకరికి అప్పగించాలని భాజపా నాయకత్వం గతంలోనే నిర్ణయించింది. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావులతోపాటు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తదితరుల పేర్లు సైతం వినిపిస్తున్నాయి. మురళీధర్‌రావు పేరు కూడా తెరపైకి రావచ్చని కొందరు నేతలు చెబుతున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల అధికారిగా కేంద్ర మంత్రి శోభ కరంద్లాజేను పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే నియమించింది. తెలంగాణ భాజపా పగ్గాలను పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే ఇస్తారా? ఇతర పార్టీల నుంచి వచ్చి ముఖ్యనేతలుగా ఉన్న వారికి అవకాశం ఉంటుందా? అన్నది తేలాల్సి ఉంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను భాజపా కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ పెంచింది.

## రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనల జోరు

మొదటి పేజీ తరువాయి...

నరేందర్ రెడ్డి, ఎండి గౌస్, మక్సుద్ అలీ, సమ్మయ్య నేత, చిన్నా చౌదరి, బాబీ చౌదరీ, నదీమ్ రాయ్, ఇబ్రహీంఖాన్, గుబ్బల లక్ష్మీనారాయణ, మూసాఖాన్, మసూద్, కార్తీక్ గౌడ్, సాజిద్, మహమ్మద్ యూసుఫ్, మెట్ల శ్రీను, శ్రీశైలం, ఏసు, నవాబ్, అల్లావుద్దీన్, జునైద్, బండ మహేందర్, కొండా శ్రీనివాస్, ఇస్మాయిల్, ఆసిఫ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూపు-3 ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. అంటే సగం మంది (50.24శాతం మంది) మాత్రమే గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యారన్నమాట. మొత్తం 3 పేపర్లకు ఈ పరీక్షలు జరిగాయి. కాగా ఇప్పటికే షెడ్యూలు ప్రకారం మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్-1, గ్రూప్-2 రాతపరీక్షల మార్కులను వెల్లడించిన కమిషన్.. మార్చి 14న గ్రూప్ 3 జనరల్ ర్యాంకు జాబితాను కూడా వెల్లడించింది. ఆయా పోస్టులకు సంబంధించిన మార్కులతో కూడిన జనరల్ ర్యాంకింగ్ జాబితాలో అభ్యర్థులు తమ మార్కులను చెక్ చేసుకోవచ్చు. 563 గ్రూప్ 1 సర్వీసు పోస్టులకు, 783 గ్రూప్ 2 సర్వీసు పోస్టులకు నియామక ప్రక్రియను అధికారులు వేగవంతం చేస్తున్నారు. ఇవి రెండూ పూర్తైన తర్వాత గ్రూప్ 3 పోస్టులకు తుది జాబితా వెల్లడిస్తారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధులను అవమానిస్తున్న టిటిడి

మొదటి పేజీ తరువాయి...

ఈ సదుపాయాన్ని పరిమితం చేయడం అన్యాయం అని అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలను సమానత్వంతో అంగీకరించాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని కోరారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని, తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా ఆంధప్రదేశ్ ప్రజాప్రతినిధులతో సమానంగా ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా రూపాయి తేలేదు

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించడం సరికాదని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత సంబంధాల గురించి తెలంగాణ ప్రజలకు ఎలాంటి అవసరం లేదని, వీరి సంబంధం వీరికే, దాని వల్ల తెలంగాణ ప్రజలకు ఏ మేలు జరుగుతుందో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో వీరి పార్టీకి ఓటు వేసి మోసపోయామని ఇప్పుడు గ్రామా గ్రామాన, గల్లీ గల్లీల్లో తీవ్ర అసంతృప్తితో బయటపడుతున్నారు. అయితే, ప్రజల వాస్తవ సమస్యలపై స్పందించాల్సిన సీఎం మాత్రం తమ బాధలను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ తిరుగుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 'ముఖం బాగోలేక అద్దం పగలగొట్టినట్లు, పాలన చేయలేక పాతగజ్జెలు మోగించినట్లు హామీలు అమలు చేయక, గాలిమాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు,' అంటూ కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. చివరగా, 'జాగో తెలంగాణ జాగో' అంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని తన ట్వీట్‌లో పిలుపునిచ్చారు.

# భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం): తెలంగాణలో పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్‌లో గురువారం అత్యధికంగా 40.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో రాగల మూడురోజుల్లో మూడురోజుల్లో ఉదయం పొగమంచే ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంటూ.. ఏడు ఏడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ 39 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందని పేర్కొంది. సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఈ క్రమంలో పలుచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రుతుపవనాల సీజన్ ముగియడంతో.. జనవరి చివరి వారం నుంచే ఎండలు భారీగా పెరిగాయి. భానుడి ఉదయం నుంచే ప్రతాపం చూపిస్తుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. ఎండాకాలానికి ముందే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతుండడంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఏ స్థాయిలో ఉంటాయోనని పేర్కొంటున్నారు. ఓ వైపు ఎండలు పెరుగుతుండడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసరమైతే తప్పా.. ఎండల్లో బయటకు వెళ్లకూడదని సూచిస్తున్నారు. బయటకు వెళ్లినా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని.. వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు.



# దేశవ్యాప్తంగా హోలీ వేడుకలు

## సంభాల్‌లో 46 ఏళ్ల తరవాడ సంబరాలు

లక్నో, మార్చి 14 (ప్రభాత ఉదయం): దేశమంతటా అత్యంత ఉల్లాసంగా, ఉత్సాహంగా హోలీ వేడుకలు జరిగాయి. జనమంతా రంగుళకేళిలో తేలియాడారు. ముఖ్యంగా చిన్నారులు వాటర్ గన్‌లను తీసుకుని రంగులు జల్లుకుంటూ ఉత్సాహాన్ని పంచుకున్నారు. కాగా.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో మాత్రం 46 ఏళ్ల తర్వాత హోలీ ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా నగరంలోని కార్తికేయ ఆలయంలో హోలీ వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ఒకరినొకరు గులాల్ పూసుకుంటూ.. సంబరాలు జరుపుకున్నారు. హోలీ ఊరేగింపు సంభాల్‌లోని ఒక మసీదు ముందు నుంచి సాగింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. వాస్తవానికి.. భస్మ శంకర్ ఆలయం అని కూడా పిలువబడే కార్తీక్ మహాదేవ్ దేవాలయం 1978లో మూసేశారు. మత అల్లర్లు నగరాన్ని కుదిపివేసిన తరువాత.. ఆలయం మూతపడింది. ఈ ఆయంలో46 సంవత్సరాల తర్వాత డిసెంబర్ 13, 2024న తిరిగి తెరిచారు. ఈ దేవాలయానికి విముక్తి కలిగిన తర్వాత వచ్చిన మొదటి హోలీ ఇది. అందుకే భక్తులు, హిందువులు పెద్ద ఎత్తున డీజే చప్పుళ్లతో నగర పుర వీధులు గుండా డ్యాన్స్‌లు చేస్తే ఘనంగా హోలీ నిర్వహించుకుంటున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవల సంభాల్ పోలీస్ అధికారి చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయ్యాయి. 'హోలీ ఏడాదికి ఒకసారి వస్తుంది. శుక్రవారం నమాజ్ 52 సార్లు చేసుకోవచ్చు. ఎవరికైనా హోలీతో ఇబ్బంది ఉంటే ఇంట్లోనే ఉండండి.' అని సంభాల్ పోలీస్ అధికారి అనుజ్ చౌదరి అన్నారు. దీనిపై రాజకీయ విమర్శలు వచ్చాయి. సంభాల్‌లోని వివాదాస్పద జామా మసీదుతో పాటు మరో 10 మసీదులను టార్పలిన్లతో కప్పారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య రెండు మతాల పండుగలు సామరస్యంగా జరుపుకున్నారు.

# విచారణకు హాజరైన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం): ఫామ్‌హౌస్ కేసులో పోలీసుల విచారణకు హాజరయ్యారు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి . ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్సీకి మొయినాబాద్ పోలీసులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఫామ్‌హౌస్‌లో జరిగిన కోడి పందాలపై మొదటి సారి ఇచ్చిన నోటీసులపై పోచంపల్లి సమాధానం ఇచ్చారు. అయితే రెండో సారి మాత్రం వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం ఉదయం వ్యక్తిగతంగా మొయినాబాద్ పోలీసుల ఎదుట విచారణకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కాగా.. సంక్రాంతి పండుగ తర్వాత మొయినాబాద్ ఫామ్‌హౌజ్‌లో కోడి పందాలు, క్యాసినో నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఫామ్‌హౌజ్‌పై దాడి చేశారు. కోడిపందాలు, క్యాసినో ఆడుతున్న దాదాపు 64 మంది అదుపులోకి తీసుకున్నారు. అలాగే దాదాపు రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. కోడిపందాలు నిర్వహిస్తున్న భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకు ముందు రెండు మూడు సార్లు కూడా మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో కోడిపందాలు నిర్వహించినట్లు పోలీసులు గుర్తించారు. కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేబట్టారు. అయితే దర్యాప్తులో భాగంగా ఫామ్‌హౌస్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిదిగా పోలీసులు గుర్తించారు. దీంతో ఆయనకు పోలీసులు మొదటి సారి నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 17 నోటీసులపై వివరణ ఇచ్చారు ఎమ్మెల్సీ. న్యాయవాదితితో కలిసి వచ్చిన పోచంపల్లి ఫామ్‌హౌస్‌కు సంబంధించి లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. అయితే మొయినాబాద్ ఫామ్‌హౌస్ తననే అని 2023లో రమేష్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రమేష్‌తో పాటు మరొకరికి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు చెప్పారు. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు తెలిపారు. అయితే కోడిపందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఇచ్చిన లేఖలో వెల్లడించారు పోచంపల్లి శ్రీనివాస్. ఇదిలా ఉండగా.. రెండో సారి కూడా పోచంపల్లికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొనడంతో ఈరోజు పోలీసుల ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్సీ విచారణకు హాజరయ్యారు.



వివరాలు వెల్లడిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

# వాచ్మెన్‌ను హత్య చేసిన పాత నేరస్థున్ని 24 గంటలలోపు అరెస్ట్ చేసిన పోలీసులు

బుద్వేల్, మార్చి14(ప్రభాత ఉదయం) : షాబాద్ శ్రీ దుర్గా వైన్స్ లో ఈ నెల 13న చోరీకి పాల్పడి, అడ్డుకోబోయిన వాచ్మెన్ ను పారతో తలపై కొట్టి హత్య చేసి పారిపోయిన పాత నేరస్థుడిని 24 గంటల లోపు పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలను శుక్రవారం రాజేంద్రనగర్ లో గల రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ లో పరిగి కి చెందిన కొందరు మిత్రులు సిండికేట్ గా ఏర్పడి శ్రీ దుర్గా వైన్స్ ను నిర్వహిస్తున్నారు. ఆ వైన్స్ లో షాబాద్ కు చెందిన అవివాహితుడు చేగూరి బిక్షపతి(35) వాచ్మెన్ గా పనిచేస్తు రాత్రి వేళలలో వైన్ షాప్ పర్మిట్ రూమ్ లోనే ఉంటాడు. ఈ నెల 12న రాత్రి వైన్ షాప్ మూసి వేసి ఇంటికి వెళ్లి పోయిన నిర్వాహకులు 13వ తేదీన ఉదయం పచ్చి వైన్ షాప్ తెరవగా, గల్లాలో ఉండాల్సిన రూ. 40వేలు కనిపించలేదు. దుకాణంలో కొన్ని మద్యం బాటిళ్లు కనిపించకుండాపోయాయి. దుకాణం కు రంధ్రం చేసి లోపలికి వచ్చిన దొంగ చోరీ చేసినట్లు గుర్తించారు. వైన్ షాప్ వెనుకాల ఉన్న పర్మిట్ రూమ్ కు వెళ్లి చూడగా వాచ్ మెన్ భిక్షపతి రక్తం మడుగులో పడి మరణించి పడి ఉన్నాడు. దీంతో శ్రీ దుర్గావైన్స్ నిర్వాహకులు షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. షాబాద్ ఇన్స్ పెక్టర్ బి.కాంతారెడ్డి వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాడు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి పర్యవేక్షణలో రాజేంద్రనగర్ డీసీసీ చింతమనేని శ్రీనివాస్ నేతృత్వంలో షాబాద్ పోలీసులతో పాటు ఎస్ఓటీ, సీసీఎస్ పోలీసులను బృందాలుగా ఏర్పాటు చేశారు. వైన్ షాప్ వద్ద దొరికిన ఆధారాల ప్రకారం చోరికి పాల్పడి దొంగతనం చేయడంతో పాటు వాచ్మెన్ ను దారుణంగా హత్య చేసిన వికారాబాద్ జిల్లా పూడురు మండలం, పుదుగుర్తి గ్రామానికి చెందిన పాతనేరస్తుడు తుమ్మలపల్లి నరేందర్ ను అరెస్ట్ చేశారు. అతను బ్యాంకులో డిపాజిట్ చేసిన చోరి సొమ్ము రూ.29 వేలను ఫ్రీజ్ చేయించారు. అతని నుంచి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నేరానికి పాల్పడిన సమయంలో ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. తుమ్మలపల్లి నరేందర్ పాత నేరస్తుడని పోలీసులు తెలిపారు. అతనిపై బహదూర్ పుర, అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో కేసులు ఉన్నాయి. షాబాద్ మండలం నాగర్ గూడ వైన్స్ షాపులో చోరీకి పాల్పడిన కేసులలో అతడు నిందితుడని తెలిపారు. ఈ కేసును చేదించిన పోలీసు అధికారులు రమణారెడ్డి, శశాంక్ రెడ్డి, ప్రశాంత్, బి. కిషన్ లతో పాటు వారి బృందాలను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ లు అభినందించారు.



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో కామదహనం, హెూలీ సంబరాలు


రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో జరిగిన కాముని దహనం కార్యక్రమంలో పాల్గొన్న యువకులు




హెూలీ పండగ సందర్భంగా మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్, బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం నేత తోకల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ బీజేపీ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి తో బీజేపీ నాయకులు, పారిశుధ్య కార్మికులు


కామ దహనం

హెూలీ వేడుకల్లో బాలసుబ్రమణ్యం కుటుంబ సభ్యులు




హెూలీ వేడుకల్లో బీజేపీ నాయకులు ఎం కొమురయ్య, యువకులు


హెూలీ వేడుకల్లో బీజేపీ మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు కొమ్మిరెడ్డి ఉమా మహేశ్వరీ రెడ్డి




హెూలీ వేడుకల్లో రాజేంద్ర నగర్ యువకులు

బుద్వేల్, మార్చి14(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ బస్తీలలో శుక్రవారం హెూలీ సంబరాలు కన్నుల పండువగా జరిగాయి. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుం డా ప్రతి ఒక్కరు హెూలీ వేడుకలలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు నృత్యాలు చేస్తు సంతోషంగా గడిపారు.

**కామ దహనం :**

హెూలీ పండుగ కు ముందు రోజు రాత్రి బస్తీ, కాలనీ కూడళ్లలలో కామ దహనం కార్యక్రమం నిర్వహించారు. బస్తీలకు చెందిన యువకులు, కాలనీలలో మహిళలు, పురుషులు ఈ కామ దహనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్మంపై సాదించిన విజయానికి ప్రతీకగా కామదహనం చేయడం జరుగుతుందని చెప్పుకున్నారు.

**హెూళీ వేడుకలలో సంతోషంగా పాల్గొన్న నాయకులు :**

హెూలీ సంబరాలలో రాజకీయ పార్టీల నాయకులు సైతం సంతోషంగా పాల్గొన్నారు. మైలార్దేవుపల్లి డివిజన్ బీజేపీ కార్పోరేటర్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ నేత తోకల శ్రీనివాస్ రెడ్డి, ఆయన తండ్రి సీనియర్ బీజేపీ నాయకులు తోకల శ్రీశైలంరెడ్డి తో కలసి పారిశుధ్య కార్మికులు, బీజేపీ నాయకులతో కలసి హెూలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ హెూలీ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హైదర్ గూడలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కె.ఉమా మహేశ్వరీరెడ్డి, బీజేపీ రం గారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య. నారగూడెం మల్లారెడ్డి, సామాజిక కార్యకర్త మ్యాదం మధుసూదన్. తెలుగుదేశం రాష్ట్ర ఆధికార ప్రతినిధి మ్యాదం రామేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా హెూలీ వేడుకలు

**అంబరాన్నంటిన హెూలీ సంబరాలు.. మార్కండేయ నగర్ లో రంగులు చల్లుకున్న భక్తి వార్తలు**





రాజేంద్రనగర్, మార్చి 14 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో హెూలీ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గురువారం రాత్రి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజా ప్రతినిధులు, పలు కాలనీల పెద్దలు కామదహనం కార్యక్రమం నిర్వహించారు. హెూలీ సందర్భంగా ఉదయం నుంచే వీధుల్లో సందడి నెలకొంది. చిన్నారులు, యువతీ, యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. కాలనీలు, రోడ్లు రంగులమయం అయ్యాయి. నాయకులు ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు.చిన్నారులు, యువత, మహిళలు తారతమ్యం లేకుండా రంగులు ఒకరిపై ఒకరు జల్లుకుంటూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. యువత రంగులు జల్లుకుని హెూలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ప్రజలు రంగులు జల్లుకొని ఆనందగా వేడుకలను ఆస్వాదించారు. హెూలీ సంబరాలు నిర్వహించుకున్నారు. రాజేంద్రనగర్ లో పోలీసులు హెూలీ సంబరాలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండ ముందస్తు చర్యలు చేపట్టారు.హెూలీ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ హెూలీ అని ఎమ్మెల్యే అన్నారు.రంగుల పండుగ హెూలీ, మీ అందరీ జీవితాలను రంగులతో నింపాలన్నారు.ఈ హెూలీ నాడు మీ కష్టాలన్నీ తొలగించాలని, మీ జీవితం అనందమయం కావాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**హెూలీ రంగుల వలె ప్రజలు సంతోషంగా ఉండాలి.. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

హెూలీ రంగుల వలె ప్రజలందరి జీవితాలలో పలు రంగులతో వెల్లివిరిసి సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో హెూలీ సంబరాల్లో భాగంగా డివిజన్ లోని శానిటేషన్ బృందం ఎస్ఎఫ్ఐ, ఎంటమాలజీ కార్మికులందరూ పెద్ద సంఖ్యలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి రంగులు పూసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నిత్యం మన కోసం కష్టపడే కార్మికులందరితో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని,ప్రతి సంవత్సరం ఇలా జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని,ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి కార్మికునికి,ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

# భవాని కాలనీలో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి

**రంగులు జల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్న భవాని కాలనీ వాసులు**





రంగులు చల్లుకుంటున్న భవాని కాలనీ యువ కెరటాలు .. హెూలీ పండుగ అనంతరం కాలనీవాసులు

బండ్లగూడ, మార్చి 14(ప్రభాత ఉదయం) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్‌లో గల భవాని కాలనీలో హెూలీ వేడుకలు అంబరాన్ని అంటాయి. రంగుల పండుగకు కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరై, చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులతో పరస్పరం మునిగిపోయారు. హెూలీకి ముందు రోజు హెూలీ కామదహనాన్ని ఘనంగా నిర్వహించి, దుష్టశక్తుల వినాశనానికి నిదర్శనంగా ప్రదక్షిణలు చేశారు. ఉదయం నుంచే ప్రత్యేక కార్యక్రమాలు, డిజే మ్యూజిక్, పాటలు, నృత్యాలతో కాలనీ మొత్తం ఉత్సాహభరితంగా మారింది. పిల్లలకు, మహిళలకు ప్రత్యేకంగా ఆటపాటలు, ఫోటో సెషన్ నిర్వహించారు. ఈ హెూలీ ఉత్సవాలలో కాలనీ ఉత్సవాల నిర్వాహకులు అర్జున్, శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ , విజయ్ హెూలీ స్పెషల్ వంటకాలు సిద్ధం చేసి, అందరికీ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ అశోక్ మాట్లాడుతూ... ప్రతి పండుగను భక్తిశ్రద్ధలతో సమిష్టిగా కలిసి జరుపుకోవడం ఆనవాయితీగా ఐక్యతగా ముందుకు సాగుతున్నామన్నారు. "భవాని కాలనీలో హెూలీ వేడుకలను ప్రతీ సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ పండుగ ద్వారా అందరిలో ఐక్యత, అనురాగాన్ని పెంపొందించుకోవడం మా లక్ష్యం" అని పేర్కొన్నారు. హెూలీ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన అర్జున్ మరియు వారి బృందానికి అసోసియేషన్ సభ్యులు అధ్యక్షులు అశోక్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ట్రెజరర్ నాగేశ్వర్ రెడ్డి , కాలనీ సభ్యులు తిరుపతి రెడ్డి, చక్రధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రాజ్ కుమార్, కిరణ్ బుడ్డే కృతజ్ఞతలు తెలిపారు.


స్వప్న

# భర్త వేదింపుల కారణంగా ఓ వివాహిత యువతి ఆత్మహత్య

బుద్వేల్, మార్చి14(ప్రభాత ఉదయం): అత్తాపూర్ పాండురంగా నగర్ లో ఓ వివాహిత యవతి గురువారం మద్యాహ్నం ప్యాన్ కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్య కు భర్త అదనపు కట్నం కోసం పెట్టే వేదింపులే కారణం అని సోదరుడు నాగశెట్టి శుక్రవారం అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా హుల్సూర్ తాలుకా, బేలూర్ గ్రామానికి చెందిన వీరాశెటి కుమార్తె స్వప్న (27) తో అదే ప్రాంతం హలాసీ గ్రామానికి చెందిన అమరేశ్ అనే వ్యక్తి తో స్తానిక సిద్ధం రామేశ్వర కళ్యాణమండపంలో 2022 జూన్ 20న వివాహం జరిగింది. వివాహ సమయంలో స్వప్నకు అయన సోదరుడు నాగశెట్టి 7 తులాల బంగారం, గృహెూపకరణ వస్తువులతో పాటు రూ.50వేలు కట్నం గా ఇచ్చారు. అమరేశ్ టిక్ టాక్ ఎంఎన్సీ కంపెనీలో పనిచేసేవాడు. పెళ్లయిన తర్వాత అమరేశ్. స్వప్నలు బీహెచ్ఈఎల్ కు మకాం మార్చారు. ఆ తర్వాత బ్రతుకుదెరువు కోసం అత్తాపూర్ పాండురం గానగర్ కు వచ్చారు. వారికి ఒకటిన్నర సంవత్సరాల వయస్సు గల తృప్తి అనే పాప ఉంది. పాప పుట్టాక అమరేశ్ భార్య స్వప్న తో తరచు గొడవ పడుతు అదనపు కట్నం తేవాలంటు వేదించడం మొదలు పెట్టాడు. ఇది తెలుసుకున్న స్వప్న సోదరుడు నాగశెట్టి రూ.50వేలు బావ అమరేశ్ ఇచ్చాడు. అయినా అమరేశ్ ఒప్పుకోక భార్య స్వప్న ను మానసికంగా, శారీరంగా వేదించడం మె దలు పెట్టాడు. అందుకే ఆమె ఆత్మహత్య చేసుకుని ఉంటుందని నాగశెట్టి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. గురువారం మద్యాహ్నం 2:55 నిమిషాలకు బీదర్ లో ఉంటున్న తనకు భావ అమరేశ్ పోన్ చేసి మీ చెల్లెలు ఆత్మహత్య చేసుకున్నదని చెప్పాడన్నారు. వచ్చి చూడగా ఆమె నిజంగానే చనిపోయి ఉందని, అప్పటికే ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారని, తన సోదరి స్వప్న మరణానికి భావ అమరేశ్ యే కారణమని నాగశెట్టి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు దర్యాప్తు చేస్తున్నారు.







# ఘనంగా సేంట్ ఆంథోనీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్

**అలరించిన చిన్నారుల డ్రామాలు. డాన్స్, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు**

రాజేంద్రనగర్, మార్చి 14(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ దుర్గ నగర్ కాలనీలోని సేంట్ అంథోని గ్రూప్స్ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు పాఠశాల కరస్పండెంట్ కిరణ్ కుమార్ సర్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా కొనసగాయి. సేంట్ అంథోని సిబిఎస్సి పాఠశాల నర్సరీ నుంచి 5క్లాస్ వరకు విద్యానభ్యసిస్తున్న విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు, భరతనాట్యం, మైకేల్ జాక్సన్ డాన్స్,తదితర నూత్యాలతోపాటు, గ్రేడ్యూహేషన్ విద్యార్థుల తల్లిదండ్రులను అమితంగా ఆకట్టుకున్నాయ్. అలాగే సేంట్ అంథోని ఎస్ఎస్సి విద్యార్థులు సైతం సైనికుల వేశాధారణ, పలురకాల నూత్యాలు, పాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలతో పాటు నుత్యాలు అనేక కార్యక్రమాలు వైభావంగా నిర్వహించారు. కరస్పండెంట్ కిరణ్ సర్ సరథ్యంలో పాఠశాలల టీచర్స్ విద్యార్థులకు సుమారు 25రోజులుగా శ్రమించి విద్యార్థులకు నేర్పించారు.



# కూకట్‌పల్లిలో ఘనంగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద అల్పాహారం పంపిణీ చేసిన జనసేన నాయకులు**

కూకట్‌పల్లి, మార్చి 14 (ప్రభాత ఉదయం) జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్ పల్లి మున్సిపల్ ఆఫీస్ దగ్గర జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లాశంకర్, సత్యసాయి, అడబాల షణ్ముఖ, బలిజేపల్లి శంకర్రావు, పులగం సుబ్బు, మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.



# రంగుల పండగ హెూలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత

కూకట్‌పల్లి, మార్చి 14 (ప్రభాత ఉదయం) ఆల్విన్ కాలనీ డివిజన్ లో కాలనీ వాసులు, శ్రేయోభిలాశుల మధ్య డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత కామదహనం చేసి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందబంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ కామదహణం లో మనలోని ఈర్ష ద్వేషం అసూర్యను దహిపంపజేసి హెూలీ పండుగతో కొత్త ఉత్సహంతో ప్రేమ అనురాగం ఆప్యాయతలమధ్య నూతన ఉత్సహంతో హెూలీ పండుగ సహజ సిద్ధమైన రంగులతో జరుకోవలని వారు అన్నారు. కాలనీ వాసుసులు, కుటుంబసభ్యుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని అన్నారు.

# పండుగ రోజు కూడా రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**



కూకట్ పల్లి, మార్చి 14 (ప్రభాత ఉదయం) బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటలను విని రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేయడం మీకు ఎంతవరకు న్యాయం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాయిన్ మాట్లాడుతూ గతంలో మీరు 10 సంవత్సరాలు ప్రభుత్వం నడిపించారు అప్పుడు ప్రతిపక్ష నాయకులను సస్పెండ్ ఎంతమందిని అసెంబ్లీ నుండి బయటకు పంపించారు, తెలంగాణ రాష్ట్రానికి తెలుసు అట్లాగే నియంత్రణ పాలన మీరు కొనసాగించారు, ఒకసారి మీరు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాం అని అన్నారు. అట్లాగే ఈరోజు మీరు వేస్తున్న ఈ గంతులు ఆ పాటలు ఇటువంటి శాస్టల్ వల్లనే మిమ్మల్ని ప్రజలు ప్రభుత్వం నుండి బయటకు పడేశారు. ఇప్పటికైనా కొంచెం బుద్ధి తెచ్చుకొని ప్రజల పక్షాన మీరు ప్రతిపక్షం కాబట్టి ప్రజల సమస్యలను ప్రజాపాలన ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పాలని ఇంకొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి ని అలాగే మిగతా మంత్రుల పైన గాని ఎటువంటి పిచ్చి పిచ్చి వాక్యాలు చేసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# సీనియర్ నాయకుడు బండి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మృతి


బండి వెంకట్ రెడ్డి

బుద్వేల్, మార్చి14(ప్రభాత ఉదయం): ప్రేమావతిపేట్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, రాజేంద్రనగర్ సర్కిల్ లో సీనియర్ నాయకుడు బండి వెంకట్ రెడ్డి (73) అనారోగ్యంతో బాధ పడుతు శుక్రవారం మృతి చెందారు. ఆయన ప్రేమావతిపేట్ గ్రామ వార్డు కమిటీ సభ్యునిగా పనిచేశారు. 1987లో టీడీపీ తరపున 17వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయారు. సుదీర్ఘ కాలం టీడీపీ నాయకునిగా, మంచి వక్తగా బండి వెంకట్ రెడ్డి పేరు తెచ్చుకున్నారు. ఆయనకు భార్య ఉమారాణి, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మరణవార్త గురించి తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, బస్తీ పెద్దలు బండి వెంకట్ రెడ్డి భౌతిక కాయాన్ని సం దర్శించి నివాళులర్పించారు. బండి వెంకట్ రెడ్డి అంత్యక్రియలు ప్రేమావతిపేట్ స్మశానవాటికలో జరిగాయి.





# శంషాబాద్ ఆర్.బి నగర్‌లో ధూమ్ ధామ్‌గా హెూలీ వేడుకలు

శంషాబాద్, మార్చ్ 14( ప్రభాత ఉదయం) హెూలీ వేడుకలను శంషాబాద్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం గురువారం రాత్రి కామ దహనం చేశారు. ఆర్ బి నగర్. మధురానగర్. పోచమ్మ గడ్డ. సిద్ధాంతి. కాపుగడ్డ. రాల్లగూడ. తొండుపల్లి. ఊటుపల్లి. చిన్న గొల్లపల్లి. నర్కుడ తదితర గ్రామాలలో హెూలీ సంబరాలు అంబరాన్ని అంశాయి. ఆర్ బి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుగని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు కలసికట్టుగా ఆడుతూ పాడుతూ హెూలీ వేడుకలు జరుపుకున్నారు. కట్టెలు పిడకలు పాత వస్తువులను దగ్ధం చేసి కామ దహనాన్ని చేశారు. అనంతరం శుక్రవారం ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగు నీళ్లు చల్లుకుంటూ సరదాగా గడిపారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ ఆర్బీనగర్ కాలనీ వాసులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పిర్యాదు

పేట్ బషీరాబాద్, మార్చి 14 (ప్రభాత ఉదయం): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు శుక్రవారం పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.


ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యేలు వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులు



ప్రభాత ఉదయం




## మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

**మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్**

**పట్టణ చౌరస్తాలో నిరసన తెలుపుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం.**

**ఉమ్మడి పాలమూరు జిల్లా సీడీసీ మాజీ చైర్మన్ గవినోళ్లబీసం చెన్నకేశవ రెడ్డి**

కొత్తకోట, మార్చి 14(ప్రభాత ఉదయం) తెలంగాణ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డినీ అసెంబ్లీ స్పీకర్ అక్రమంగా సస్పెన్షన్ వేటు వేశాడని దానిని వెంటనే ఉపసంవారించుకోవాలని మాజీ జడ్పీ వైస్ చైర్మన్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వామన్ గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట చౌరస్తాలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అసెంబ్లీ సస్పెన్షన్ నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. శాసన సభలో ఆరు గ్యారెంటీలపై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడితే సస్పెండ్ చేస్తారా అంటే ప్రభుత్వ వైపల్యాలను ఎండగడితే సస్పెండ్ చేస్తారా అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఇచ్చిన హామీలను అమలు చేయమని అడిగితే అసెంబ్లీలో సస్పెండ్ చేయడం అరెస్టులు విడ్డురమ్మన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుండి వ్యతిరేకత మొదలైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రూ, శ్రీనుజీ, అద్వానీ శ్రీను, రాములు యాదవ్, కృష్ణయ్య గౌడ్, బాబా, దాసరి విజయ్, సత్యం యాదవ్, కిరణ్, షకీల్, హొటల్ రాజు, గోవర్ధన్, ఇశ్రాయిల్, ప్రభుదాస్, వెంకటయ్య, నాగన్న, సంద శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రంగులు చల్లుకుంటున్న సంఘం ప్రతినిధులు

## పాత నగరంలో ఘనంగా హెూలీ వేడుకలు

చార్మినార్, మార్చి 14(ప్రభాత ఉదయం) పాతనగరం లో శుక్ర వారం పాత నగర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. వసంతం వచ్చింది, రంగులు పండుగ తెచ్చింది అంటూ హెూలీ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ హెూలీ వేడుకల్లో పాత నగర మున్నూరు కాపు సంఘం, వ్యవస్థాపక అధ్యక్షుడు, అధ్యక్షులు ఆకుల శ్రీరాములు , ప్రధాన కార్యదర్శి బిట్ల హంస రాజ్ , ఉపాధ్యక్షులు దేవరశెట్టి ప్రభాకర్, కసరపు చంద్ర కుమార్, పల్లె శ్రవణ్ కుమార్, పోసు కృష్ణ, ట్రెజరర్ మామిడి నర్సింగ్ రావు, కమిటీ సభ్యులు, శ్రీ కిషన్ రావు శ్రీ శ్రీనివాస్ రావు, అల్లం భను మూర్తి, ఆకుల ప్రభాకర్, భస్థి ప్రముఖులు కలసి హెూలీ జరుపుకున్నారు మనసులోని క్లేష హరణం – హెూళికా దహనం, రంగుల కోలాహలం, అన్నిటి ఆత్మీయ కలియక హెూలీ పండుగ, సందర్భంగా అధ్యక్షులు ఆకుల శ్రీరాములు , కమిటీ సభ్యులు హిందూ బంధువులందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.



## బహుజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే బండ్ల

**గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు**

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి14(ప్రభాత ఉదయం)బహుజనులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన గొప్ప నాయకుడు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు కొనియాడారు. శుక్రవారం కేటిదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న ధరూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ లు పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా అగౌరవపరచారని కొందరు సోషల్ మీడియాలో చేసిన నిరాదారణ ఆరోపణలు ఆయన ఖండించారు. బహుజనులు రాజకీయంగా ఎదగడానికి స్థానిక ఎమ్మెల్యే సమన్యాయం పాటిస్తు అందరికి నామినేటెడ్, రాజకీయ పదవులు ఇచ్చి గౌరవిస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిరంతరం ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఆ రోజు జరిగిన సమావేశానికి తాను ఆలస్యంగా రావడం జరిగిందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే తాను ఎమ్మెల్యే అని మరచి, సామాన్య వ్యక్తిలాగ అందరితో కలిసియ తిరుగుతారని, ఎమ్మెల్యేకు ప్రజల్లో ఉన్న మంచితనం, ఆదరణను ఓర్వ లేక కొందరు ఈవిధంగా ఆరోపణలు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేసే నాయకులు ముందు నిజాలు తెలుసుకొని ఆరోపించాలని విమర్శించారు.

# గద్వాలలో ఘనంగా హెూలీ సంబరాలు





**పోలీస్ సంబరాల్లో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 14(ప్రభాత ఉదయం) గద్వాల హెూలీ.. హెూలీల రంగ హెూలీ.. చమ్మకేలిలా హెూలీ అంటూ ఊరువాడ ప్రజలు హెూలీ సంబురాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే యువత, చిన్నారులు, పెద్దలు ఇంటి ఆవరణలతో పాటు ప్రధాన కూడళ్లలో రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబురాలు అంబరాన్నంటేలా వేడుకలు చేసుకున్నారు. జిల్లా కేంద్రంతో పాటు, మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో కామదాహన కార్యక్రమం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. చిన్నారులు, మహిళలు కామదాహనం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కొన్ని వస్తువులను తీసుకుని కామదాహనం చేసే ప్రధాన కూడళ్ల వద్దకు చేరుకుని కొద్దిసేపు ఆటపాటలతో కేరింతలు కొట్టారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో కామదాహనం కార్యక్రమం నిర్వహించారు. గద్వాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి నాయకులు కార్యకర్తలు రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, అధికారులు హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. హెూలీ పండుగలోని రంగుల వలే ప్రజలు ఆనందోత్సవంతో జీవించాలని వారు ఆకాంక్షించారు.

# అసత్యలాపై మాట్లాడితే సస్పెన్షన్ శిక్ష వేస్తారా?

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి14(ప్రభాత ఉదయం)తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగంలో అసత్యలాపై బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడితే ప్రజాస్వామ విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయటం దారుణమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హన్మంతునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ నుంచి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ నాయకులు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాసు హన్మంతు నాయుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అప్రజాస్వామికంగా ఉందన్నారు. ప్రభుత్వ పాలనపై పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజాపాలన



ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పుకుంటుందని, ప్రజలకు ఇచ్చిన హామీలపై మాట్లాడే బీఆర్ఎస్ పార్టీ నాయకుల గొంతు నొక్కడం ఏమిటి’ అని ఆయన ప్రశ్నించారు. అనని మాటలు అన్నట్టు ఆరోపించి అబద్ధాల ఆధారంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కాంగ్రెస్ ప్రభుత్వం సస్పెండ్ చేసిందని మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉంటే కాంట్రాక్టులు, కమీషన్లు, ఢిల్లీకి పంపుతున్న మూటల విషయాలు ప్రజలకు తెలుస్తాయనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ‘ప్రశ్నిస్తే కేసులు,అక్రమ అరెస్టులు, సభలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే గొంతు నొక్కటం, సస్పెండ్ చేయటం ఇదేనా ప్రజా పాలన?’ అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు ఎక్కడ జరిగిందో చూపాలని ప్రశ్నించారు. రైతుబంధు లేదు, రుణమాఫీ పూర్తిగా అమలు కాదు, తులం బంగారం ఇచ్చింది లేదు, మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఎక్కడో చెప్పాలని డిమాండ్ చేశారు. అమలుకు నోచుకోని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర పరిపాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోనేష్, బీచుపల్లి, శ్రీరాములు, గంజిపేట రాజు, తిరుమలేష్, తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య, గోవర్ధన్, ఆటో మక్బూల్, వసుంధర, రమేష్, వీరేష్ గౌడ్, గంగాధర్, చిన్న, వెంకటేష్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ప్యాకేజి కాలువకు సాగునీటి విడుదల



గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి14(ప్రభాత ఉదయం)ర్యాలంపాడు రిజర్వాయర్ ఆయకట్టు కిందా కేటిదొడ్డి మండలంలోని పలు గ్రామాల వ్యవసాయ పొలాలకు సాగుకనీరందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని గతంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ పొలాలను పరిశీలించి తక్షణమే నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం 104 ప్యాకేజి కాలువకు సాగునీటిని విడుదల చేశారు. కాలువలో సాగు నీటిని విడుదల చేయడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో వార బంధీ ద్వార సాగునీరు విడుదల చేయడంతో చివరి ఆయకట్టు గ్రామాలైన కొండాపురం, గువ్వల దిన్నె, తదితర గ్రామాలకు సాగునీరందక పంటలు ఎండిపోయాయి. బీజేపీ నాయకులు, రైతులు తక్షణమే నీటిని విడుదల చేయాలని జిల్లా అధికారులను కోరిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కేటిదొడ్డి మండలం బీజేపీ మండల నాయకులు శ్రీపాదరెడ్డి మాట్లాడుతూ. . ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి 104ప్యాకేజీ కాలువకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరందేలా అధికారులు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారబంధీ ద్వారా సాగు నీటిని విడుదల చేసిన చివరి ఆయకట్టు గ్రామాల వ్యవసాయ పొలాలకు సాగురందేలా ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.



## ఘనంగా మహిళల హెూలీ వేడుక

కొత్తకోట, మార్చి 14(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణానికి చెందిన రచ్చ కట్ట మహిళ సభ్యులు శుక్రవారం రసాయనాలు లేని రంగులు తయారు చేసుకొని రంగుల జల్లులతో తడిసి ముద్దయ్యారు.ఒకరిపై ఒకరు కలర్స్ చల్లుకొని హెూలీని ఆనందోత్సాహాల వెల్లువలో చిన్న పిల్లలు మహిళలు హుషారుగా ఓ పూటంతా ఒళ్ళు మరించి హెూలీ పండగ సంబరం అంబరాన్ని అంటించారు.




# రాణా సాక్షిగా నాయకుల ఘర్షణ

**పోలీసుల లాఠీ చార్జ్**

**కవరేజ్ కు వెళ్లిన మీడియా పై పోలీసుల దాడులు?**

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి14(ప్రభాత ఉదయం)ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్ కు వెళ్లిన రెండు వర్గాలు నేతలు ఒకరి పై నొక్కరు దాడులు చేసుకున్న ఘటన శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. ఇరు వర్గాల నేతలు ఘర్షణకు దిగడంతో పరిస్థితి ని అదుపులోకి తీసుకవచ్చేందుకు పోలీసులు లాఠీ చార్జ్ చేసే పరిస్థితి వచ్చింది. పోలీస్ స్టేషన్ ఆవరణలోనే దాడులకు పాల్పడటం కొసమెరుపు.. వివరాలకు వెళ్లితే... శుక్రవారం గద్వాల పట్టణ ప్రజలందరు హెూలీ వేడుకల్లో మునిగితేలారు. గద్వాల పట్టణం పలు వార్డులకు చెందిన యువకులు హెూలీ వేడుకలు ముగించుకొని నదీ అగ్రహారం వద్ద కృష్ణానదీలో స్నానం ఆచరించారు. అనంతరం నదీ అగ్రహారం సమీపంలో మద్యం మత్తులో రెండు వర్గాలకు చెందిన యువకుల మధ్య మాటా మాటా పెరిగి వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో రెండు వర్గాల యువకులు దాడులకు దిగ్గారు. విషయం తెలుసుకున్న గద్వాల టౌన్ పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుకున్న కాంగ్రెస్ నాయకులు డిటిడిసి నర్సింహ్మా, బీజేపీ నాయకులు రజక నర్సింహులు తో పాటు ఇరువర్గాల నాయకుల మద్దతుదారులు పెద్ద ఎత్తున గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకునే క్రమంలో వారి ఇద్దరి మధ్య వాగ్వివాదం జరగడంతో ఇరువురి మధ్య తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఇరువర్గాల అనుచరులు సైతం మరో మారు ఘర్షణకు దిగారు. దీంతో పోలీసులు తక్కువ సంఖ్యలో ఉండడంతో పరిస్థితి కంట్రోల్ రాకపోవడంతో.... సమాచారం అందుకున్న గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ హుటా హుటిన టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. పోలీస్ సిబ్బంది ఇరువర్గాలను చెదరగొట్టారు. అప్పటికే విషయం తెలుసుకున్న మీడియా రిపోర్టర్ లు టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని కవరేజ్ చేసే క్రమంలో వారి పై కూడా పోలీసులు లాఠీ చార్జ్ చేసినట్లు మీడియా మిత్రులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న గద్వాల డీఎస్పీ మోగిలయ్య టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకుని పరిస్థితి ని సమీక్షించారు. పోలీస్ స్టేషన్ సాక్షిగా నాయకులు ఘర్షణ పడారన్నా వార్త జిల్లా కేంద్రంలో దహనంలా వ్యాపించింది. దీంతో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ఫికెటింగ్ ఏర్పాటు చేసినట్లు సమాచారం.



## ప్రతిపక్షానికి సమాధానం చెప్పలేకనే జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్: గుంటి చరణ్

శంషాబాద్, మార్చ్ 14( ప్రభాత ఉదయం) అసెంబ్లీలో ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీ దొడ్డిదారిన తప్పించుకోవడానికి జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేశారని శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటి చరణ్ ఆరోపించారు. అసెంబ్లీలో పలు సమస్యలపై ప్రభుత్వాన్ని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నిలదీయడంతో సమాధానం చెప్పవలసిన అధికార పక్షం ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రతిపక్షం గొంతు నోరు నూకాలని చూస్తున్నారని చరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 14 నెలల వివరిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుండి ఊహించని విధంగా చిత్కారాన్ని ఎదుర్కొంటున్నదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని. రాష్ట్రంలో తిరిగి కెసిఆర్ ప్రభుత్వం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్తీక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడం కోసం నాయకులు కార్యకర్తలు అందరూ ఏకతాటిపై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608